నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 27 జులై 2024 | పేజీలు 8

# జలదివాసంలోకి సంగమేశ్వరుడు



జలాదివాసంలోకి వెళ్లిన సంగమేశ్వర ఆలయ గోపురానికి హారతి ఇస్తున్న ఆలయ ప్రధాన పూజారి తెలకపల్లి రఘురామశర్మ

- జలాశయం 864 అడుగుల నీటి మట్టం
- వచ్చిన చేరిన నీరు 862 అడుగులు
- పూర్తిగా నీటిలో మునగనున్న సంగమేశ్వరాలయం

2లో



జలాదివాసంలోకి సంగమేశ్వరం ఆలయం

## అక్కడ ఫుల్-ఇక్కడ నిల్



ఆర్డియస్ ఆనకట్టపై ఎక్కిపారుతున్న నీరు

**కోసిగి మేజర్ న్యూస్:** 'అన్నీ ఉన్నా.. అల్లుడునోట్లో శని' అనే సామెతలాగా కోసిగి మండలంలో కోట్లాది రూపాయలతో నిర్మించిన ఎత్తిపోతల పథకాల పరిస్థితి కనిపిస్తుంది. అటు వానదేవుడు-ఇటు తుంగభద్రనది పొంగిపొర్లి పరవాలు తొక్కుతున్న సమయాలలో ఎత్తిపోతల పథకాలకు నీరు పంపిణీచేయక వెలవెలబోతున్న చేరువులను చూస్తే పంపౌస్‌లున్నా.. నదిలో నీరు ఉన్నా.. పంపిణీ చేసేందుకు చెరువులు సిద్దంగా ఉన్నా.. అధికారుల నిర్లక్ష్యం వల్ల 'అన్నీ ఉన్నా..

మిగతా 2లో

- ఎడారిని తలపిస్తున్న దుద్ది చెరువు
- నీరులేక వెలవెలబోతున్న ఎత్తిపోతుల పథకాలు
- మరమ్మత్తులకు నోచుకోని ఎత్తిపోతుల పథకాలు



నీరులేక ఎండిపోయిన దుద్ది చెరవు

## శ్రీశైలం డ్యామ్ @ 109 టీఎంసీలు



కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం

- శ్రీశైలానికి 2,58,069 క్యూసెక్కుల భారీగా వరద
- 861 అడుగులకు చేరిన నీటిమట్టం
- కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం
- ఎడమ గట్టు భూగర్భ విద్యుత్ కేంద్రంలో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి
- మరో నాలుగు రోజుల్లో శ్రీశైలం డ్యాం గేట్ల ఎత్తివేత..?



ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రం



శ్రీశైలం డ్యాం దృశ్యం

## తుంగభద్ర డ్యాం 30 గేట్ల ద్వారా నదికి నీరు విడుదల

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**

తుంగభద్ర జలాశయంకు వరద నీరు పోటేత్తింది.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు వచ్చి జలాశయంకు చేరుతుండడంతో పూర్తి గరిష్ట నీటి మట్టంకు చేరుకోవడంతో డ్యాంకు ఉన్న 33 గేట్లులో శుక్రవారం 30 గేట్లును ఎత్తి 1,14000 లక్షల క్యూసేక్స్ నీటిని నదికి విడుదల చేశారు.ఎగువ ప్రాంతాల ద్వారా వరద నీరు 1,00458 క్యూసేక్స్‌ల నీరు జలాశయానికి చేరుతుంది. జలాశయం గేట్లుకు విద్యుత్ దీపాల అలమర్చుడంతో గేట్ల ద్వారా నదికి నీటిని విడుదల చేయడం వల్లా విద్యుత్ కాంతులతో శోభిల్లింది. భారీగా నది ద్వార నీరు పరవళ్ళు తోక్కుతూ పారుతుండడంతో నది తీర ప్రాంతాల వాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

- విద్యుత్ కాంతుల నడుమ డ్యాం గేట్ల నుండి నదికి పారుతున్న నీరు
- 1.14 లక్షల క్యూసెక్కుల నీరు నదికి విడుదల



విద్యుత్ కాంతులతో శోభిల్లిన తుంగభద్ర జలాశయం

## వామ్మో శివ సర్కిల్..!

**ఎమ్మిగనూరు,మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు పట్టణంలో ప్రధాన రహదారి, అందులో ప్రధాన కూడలి.. పట్ట పగలే మహిళలకు ఇక్కట్లు.. చుక్కలు చూయిస్తున్న మందు బాబులు ..వామ్మో శివసర్కిల్ అని భయపడే పరిస్థితినెలకొంది.. అక్కడ వున్న నిఘా నేత్రాలు నిద్దర పోతున్నాయి..కూడలిలో వున్న మాంసపు కొట్టులో వంటకాలు

మిగతా 2లో

- మందు బాబులకు అడ్డా..
- మహిళలకు ఇక్కట్లు.. పట్ట పగలే చుక్కలు
- సమీప సందులో వసతి గృహాలే చేటు
- మాంసపు కొట్టుల్లో మందుబాబుల కాటు
- నిద్రపోతున్న నిఘా నేత్రాలు



## ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

- రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

**కర్నూలు, మేజర్ న్యూస్ :** ఇసుకను పారదర్శకంగా అందరికీ అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా

మిగతా 2లో

## ముదురుతున్న రేషన్ డీలర్ల గొడవ

2లో



డీలర్ షాప్ వద్ద బియ్యం దింపకుండా పెట్టిన దృశ్యం

సూర్య

శనివారం | 27 జులై 2024

# శ్రీశైలం డ్యామ్ @109 టీఎంసీలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల జలాశయం జలకళను సంతరించుకుంది.గత ఏడాది కనీసం ఎటువంటి వరద ప్రవాహం లేనప్పటికీ ఈ ఏడాది శ్రీశైలానికి భారీగా వరద నీరు ప్రవహిస్తుంది. ఎగవ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవడంతో ప్రాజెక్టులన్ని జలకతో కళకలళలాడుతున్నాయి.దీంతో కృష్ణ నది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల ప్రాజెక్టు గేట్ల ద్వారా 2,29,929 క్యూసెక్కులు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 20,854 క్యూసెక్కులు, సుంకేసుల ప్రాజెక్టు ద్వారా 7,286 క్యూసెక్కులు మొత్తంగా 2,58.069 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలానికి చేరింది.దీంతో డ్యాం నీటిమట్టం క్రమంగా పెరుగుతూ 861 అడుగులకు చేరింది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయంలో 109.0060 టీఎంసి ల నీటి నిల్వలు నమోదయ్యాయి. జలాశయంలో నీరు పుష్కలంగా ఉండటంతో తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నారు.విద్యుత్ ఉత్పత్తి ద్వారా 35,315 క్యూసెక్కుల నీటిని దిగువ నున్న నాగార్జున సాగర్ కు విడుదల చేశారు.ఇదే విద్యుత్ కేంద్రంలో గడచిన 24 గంటల వ్యవధిలో జలాశయం నుంచి 36,243 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 17.768 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.లోడ్ డిస్పాచ్ ఆదేశాల మేరకు ఆంధ్ర పరిధిలోని కుడి గట్టు జల విద్యుత్ కేంద్రంలో కూడా 110 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించినట్లు ఏపీ జెన్కో రైట్ బ్యాంక్ చీఫ్ ఇంజినీరు కాంతారావు తెలిపారు. ప్రస్తుతం కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 45,236 క్యూసెక్కుల నీరు విడుదలైంది.మరో నాలుగు రోజుల్లో శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటుందని అదే సమయంలో గేట్లను తెరిచే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

(మొదటి పేజి తరువాయి)

జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.విజయవాడ నుండి ఇసుక ఆపరేషన్స్ పై ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆరు నుండి ఎనిమిది నెలలకు ఇసుకను సరఫరా చేసేలా ప్లాన్ చేయడంతో పాటు ప్రస్తుతం, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్తగా కూడా ఇసుక రీచ్‌లను గుర్తించాలన్నారు. డిసిల్టింగ్ పాయింట్లను మరో 15 రోజుల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రవాణా కు సంబంధించి వాహన యజమానులు ఎక్కువ ధర వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద తప్పనిసరిగా సిసి కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లా స్థాయి ఇసుక కమిటీ లోని అధికారులందరూ ప్రతి వారం ఇసుక రీచ్‌లను పరిశీలించాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సెబ్ అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ వినోద్ కుమార్,డిఆర్ఓ మధుసూదన్ రావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ శ్రీధర్,డిపిఓ నాగరాజు నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, కాలుష్య నియంత్రణ అధికారి మునిప్రసాద్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముదురుతున్న రేషన్ డీలర్ల గొడవ

**ఇప్పటి వరకు 50 షాపులకు చేరని రేషన్ బియ్యం..**

**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :**
నగరంలోని 50 రేషన్ షాపులకు ఇప్పటివరకు రేషన్ బియ్యం అందకపోవడంతో రేషన్ డీలర్ల మరియు గోడౌన్ ఇంచార్జ్ మధ్య గొడవ తారాస్థాయికి చేరింది. కర్నూలు ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి 162 షాపులకు రేషన్ బియ్యం అందాల్సి ఉంది. స్టేజి 2 కాంట్రాక్టర్, గోడౌన్ ఇంచార్జి మధ్యన సఖ్యత లేని కారణంగా బియ్యం పంపిణీ చేయడంలో జాప్యం జరుగుతుంది. టౌన్ హమాలీలు రేషన్ షాపుల వద్ద దించేందుకు క్వింటాళ్ల రూ. 20 రూపాయల చొప్పున హమాలి కూలి ఇవ్వాలని పట్టుబట్టడంతో డీలర్లు మాకు సంబంధం లేదని ఫ్రీగా ఇస్తే దించుకుంటామని భీష్మించి కూర్చున్నారు. అయితే అధికారులు చొరవ తీసుకోకుండా ఉండడంతో రేషన్ షాప్ డీలర్లు గోడౌన్ నుంచి బియ్యంతో వచ్చిన లారీలను వెనక్కి తిప్పి పంపుతున్నారు. నగరంలోని వన్ టౌన్ పరిధిలో ఉన్న 50 రేషన్ షాపులకు ఇప్పటివరకు బియ్యం అందకపోవడంతో ఒకటో తారీకు నుంచి బియ్యం ప్రజలకు పంపిణీ చేయవలసి ఉండగా ఈసారి జాప్యం జరిగే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇప్పటికైనా డీఎస్ఓ, సివిల్ సప్లై అధికారులు, కలెక్టర్ చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని డీలర్లు కోరుతున్నారు.

# మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద ఈవో పెద్దిరాజు, అధికారులు,అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆయనకు ఆహ్వానం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా అధికారులు శేష వస్త్రం,లడ్డూ ప్రసాదాలతో ఎమ్మెల్యేని సత్కరించారు.



స్వామి అమ్మవార్ల దర్శనానికి వెళ్తున్న ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి

# సైనికులు దేశానికి వెన్నుముక లాంటి వారు- బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** సైనికులు దేశానికి వెన్నముక వంటి వారని బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. శుక్రవారంనాడు కార్గిల్ అమరవీరులకు వారు ఘనంగా నివాళులు అర్పించారు. కార్గిల్ 25వ డివాక్ సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల సంఘం వారు బి.సి రాజారెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై కార్గిల్ యుద్ధంలో అమరులైన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ సైనికులు దేశానికి వెన్నముక అని ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రీ జై జవాన్ - జై కిసాన్ అనే నినాదాన్ని దేశవ్యాప్తంగా తీసుకొచ్చారని రైతులు, జవానులు లేకపోతే దేశం ఎప్పుడో ఆంగ్లేయుల పరం అయుండేదన్నారు. అవినీతిలో దేశ సరిహద్దుల్లో మైనస్ డిగ్రీ ఉష్ణోగ్రతలను సైతం లెక్క చేయకుండా రాత్రీ, పగలు కంటిమీద కునుకు లేకుండా పహార కాస్తూ దేశాన్ని కాపాడుతున్నారని కార్గిల్ యుద్ధంలో 500మంది అమరులు కావడం అత్యంత బాధాకరమని వారి త్యాగాలను ఎప్పటికీ మరువకూడదన్నారు.అనంతరం రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు వారి సమస్యలను వినితి పత్రం రూపంలో రాజారెడ్డికి అందజేశారు. అందు కు స్పందించిన ఆయన మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యకు పరిష్కారాన్ని చూపుతానన్నారు.



కార్గిల్ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న బి.సి రాజారెడ్డి

# జలదివాసంలోకి సంగమేశ్వరుడు

**కొత్తపల్లి, మేజర్ న్యూస్ః** సప్తనదుల సంగమంలో వెలసిన సంగమేశ్వరుడు జలాదివాసంలోకి వెళ్లనున్నాడు. శుక్రవారం ఆలయం శిఖర భాగం కూడా మునిగి కేవలం రెండు అడుగుల మేరకు శిఖరం తేలివుంది. జలాశయంలో 864 అడుగులు నీటి మట్టం చేరినట్లయితే సంగమేశ్వర ఆలయం పూర్తిగా నీట మునుగుతుంది. ప్రస్తుతం 862 అడుగులు నీరు చేరుకొని ఉన్నాయి. ఇంకా రెండు అడుగుల నీరు వచ్చినట్లయితే సంగమేశ్వర ఆలయం పూర్తిగా నీటిలో మునిగి ఉండి కొన్ని నెలలపాటు పూజలకు దూరంగా ఉండనుంది. ఈ డిసెంబర్ నెలలో బయల్పడిన ఆలయం అప్పటి నుండి ఇప్పటి వరకు దాదాపు 8 నెలలపాటు పూజలు అందుకుంది. జలాశయంలో ఎగువ ప్రాంతాల నుంచి అధిక వరదనీరు వచ్చి చేరడంతో కేవలం 5 రోజుల్లోనే సంగమేశ్వర ఆలయం పూర్తిగా నీటిలో మునిగి పోయింది. మళ్లీ పూజలు జరగాలంటే జలాశయంలో నీరు తగ్గాకనే మళ్లీ పూజలు జరిగే అవకాశం నెలకొంది.

# వామ్మో శివ సర్కిల్..!

(మొదటి పేజి తరువాయి)

వండి పెడుతుంటే అక్కడే మద్యం తాగి ఉగిపోతున్న మందు ప్రియులు ఏ మహిళ కనబడిన ప్రియురాలి లాగా పక్కనే లాడ్జి లు వున్నాయివెళ్దాం అనే పదంతో ఒంటరిగా ఉన్న మహిళలను వేదిస్తున్నారు.. ఇలాంటి సంఘటన శుక్రవారం మిట్ట మధ్యాహ్నం చోటు చేయనుకోంది.. సమీప పట్టణం కు చెందిన భార్య, భర్తలు ఊరు వెళ్లే సమయంలో అక్కడ వున్న ఓ బిర్యానీ హొటల్ కి వెళ్లి పార్సిల్ తేవడానికి భార్యను తన బైకు దగ్గర ఉంచి వెళ్లారు. భర్త తిరిగి వచ్చే లోపు ఓ మందు బాబు ఆ మహిళ పట్ల అసభ్యంగా మాటలు మాట్లాడుతున్న సమయంలో ఆమె వారిస్తుంది.. ఇది గమనించిన భర్త అక్కడికి చేరుకొని ఆ మందుబాబు భరతం పట్టారు.. పట్టపగలే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం అక్కడ వున్న వ్యాపారులను నివ్వెర పరిచింది.. మరో ఇద్దరు తోడు అయి కొట్టారు. ఇలాంటి సంఘటనలు బలమైన కారణం సమీపంలోని సంధుల్లో వున్న వసతి గృహాలే కారణం అని అక్కడి వ్యాపారాలు వాపోతున్నారు.. గత కొంత కాలంగా శివ కూడలి లో సూదుర ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు విటుల కోసం అన్వేశిస్తూ కనిపించడం కొసమెరుపు..అదే దారిలో మహిళలు వుంటారనే భావనలో మందు బాబులు మత్తులో ఏది చేసిన సరిపోతుంది అనుకుంటా ఇలా ప్రవర్తించి ఇబ్బందులకు మహిళలను గురి చేస్తున్నారు..ఎమ్మిగనూరు పట్టణంలో 3బార్లు వున్నా కూడా మటన్ కొట్టుల్లో అనుమతులు తాగేందుకు ఎవరిచ్చారో అర్థం కావడం లేదు.. అక్కడ ప్రధాన కూడలి కావడం తో ప్రైవేట్, ఆర్టీసీ బస్సులు కోసం నిలిచి ఉండటం జరుగుతుంది. ఇలాంటి నాలుగు రోడ్ల సర్కిల్ నందు నిఘా నేత్రలు పని చెయ్యకపోవం వల్లనే అరాచక శక్తులు అటాడుతున్నాయి. ఇప్పటికే చిన్నారులు, మహిళలు పడుతున్న ఇబ్బందులు పసిగట్టి అక్కడ మందు, ముక్క నడిపించే వ్యాపారాలపై చర్యలు తీసుకోవాలని పలువురు చర్చించుకొంటున్నారు. ఇకనైనా మహిళా లోకాన్ని ఇబ్బంది కలుగకుండా పట్టణ అధికార యంత్రాంగం, పాలకులు దృష్టి సరిస్తారేమో వేచించుద్దాం..

# అక్కడ ఫుల్ - ఇక్కడ నిల్

(మొదటి పేజి తరువాయి)

అల్లుడినోట్లో శని' అన్నసామెతను ఇరిగేషన్ అధికారులు పాట్టిస్తున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. కోసిగి మండలంలో ముగులదొడ్డి, దుద్ది, పులికనుమ, మాధవరం ఎత్తిపోతల పథకాలను కోట్లాది రూపాయలతో నిర్మిచినా.. ఇప్పటికి ప్రస్తుతం దిష్టిబొమ్మలాగా కనపిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. నది పొంగిపొర్లుతున్న సమయంలో అధికారులు నీటిని పంపిణీచేసేందుకు ఇప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం అన్యాయం అన్నారు. దాదాపుగా 10వేల ఎకరాలకుపైగా ఈ ఎత్తిపోతల పథకాల ద్వారా పంటలకు సాగునీరు అందడం జరగుతుంది. నదిలోనీరు ఉన్నప్పుడే పంపిణీచేసుకొని నీటిని చెరువుల్లో నిల్వ ఉంచుకోవల్సిన సమయంలో అధికారులు కనిపించకపోవడం దారుణమని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. నదిలోనేమో నీరు ఫుల్-చెరువుల్లో మాత్రం నీరులేక నిల్‌గా, ఎడారిలాగా కనిపిస్తున్నాయని రైతులు గుండెలు బాధుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులకు నీటిని పంపిణీచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# మల్లన్న సేవలో కార్మిక శాఖ మంత్రి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ శుక్రవారం రాత్రి దర్శించుకున్నారు ఆలయ రాజగోపురం వద్ద మంత్రికి ఈవో పెద్దిరాజు అధికారులు అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు.స్వామి అమ్మవార్లను ఆయన ధూళి దర్శనం చేసుకొని శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించుకోనున్నారు.ఏఈఓ శ్రీనివాసరావు,ఎపిఆర్ఓ శివారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు తదితరులు ఉన్నారు.



రాష్ట్ర కార్మిక శాఖమంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

# గిరిజన రైతులకు బ్యాంకు రుణాలకై సమావేశం

**మహానంది, మేజర్‌న్యూస్ః** మహానంది చెంచులక్ష్మి గూడెంలోని గిరిజన రైతులకు బ్యాంకు రుణాలను ఇప్పించేందుకై అధికారులు సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఐటీడీఐ ఏపీఎం జోహార్ బాష, మహానంది వీఆర్‌ఓ శివ ప్రసాద్, వీఏఏ వసుంధర తదితర అధికారుల బృందం గూడెం ప్రజలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలను చేశారు. ఆర్ఓఎఫ్ఆర్ పంట భూములకు రుణాలను ఇప్పించేందుకై చర్చించామన్నారు. 22మందికి యూనియన్ బ్యాంకు మహానంది వారి తరుపున పంట రుణాలను ఇప్పించేందుకు చర్చించి అర్జీలు తీసుకోవడం జరిగిందన్నారు. బ్యాంకు అధికారులతో మాట్లాడి త్వరలో రుణాలు అందేలా చూస్తామని అధికారులు పేర్కొన్నారు. ఐటీడీఏ ఏపీఓ మాట్లాడుతూ లైవ్ స్టాక్ స్కీం ద్వారా చెంచులకు లోన్ ఇచ్చుటకు ఒక్కొక్క యూనిట్‌కు 11 మేకలు, ఒక పొట్టేలు ఉంటే వాటికి కూడా


మహానంది చెంచు గూడెంలో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

బ్యాంకు రుణాలు ఇప్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చెంచుగూడెం అధ్యక్షులు చలం చలం శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి


రికార్డులను పరిశీలిస్తున్న ప్రోగ్రామ్ అధికారి కాంతారావు నాయక్

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ః** వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆ వ్యాధులు రాకుండా వైద్యాధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కాంతారావు నాయక్ తెలిపారు. శుక్రవారం కొత్తపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం గువ్వలకుంట్ల, కొత్తపల్లి, తువ్వపురం, పెద్ద గుమ్మడాపురం గ్రామాలలో పర్యటించారు. ఆయా చెంచు గూడెంలను పరిశీలించి జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. 104 సేవలను నిరంతరం గ్రామాల్లో వినియోగించి వ్యాధులు రాకుండా చూడాలన్నారు. కుష్టువ్యాధిపై నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. వైద్య సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వ్యాధులు రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మహమ్మద్ బేగ్, పీహెచ్ఓ బాలకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీని కలిసిన
# ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు


ఎస్పీని సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జి.బిందుమాధవ్‌ను శుక్రవారం ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం.రమేష్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీని శాలువతో సన్మానించారు. అనంతరం కర్నూలు ఉమ్మడి జిల్లాలో దళితులపై జరిగిన దాడులు, హత్యలు, అతాచార్యాలను ఎస్పీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు శ్రీనివాసులు, పెద్దరాజు, చెన్నకేశవులు, రాజశేఖర్, హరి పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** దేశ రక్షణ కోసం భారత సైనికులు చేసిన ప్రాణత్యాగాలు మరువలేనివని నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో టీడీపీ, బీజేపీ, జనసేనల ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ నిర్వహించారు. కార్గిల్ యుద్ధంతో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు కాగాడాలతో నివాళులర్పించారు. గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం సైనికులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేస్తారన్నారు. వారిని మనం ఎప్పటికీ మరువకూడదన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్‌వి.రామక్రిష్ణ, పీయూ మాదన్న, ఫిరోజ్, ఖాజామియా, రవి ప్రకాష్‌రెడ్డి, పోలిరెడ్డి, సులేమాన్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న దృశ్యం

# రెవిన్యూ అధికారుల అక్రమాలపై బాధితులు ఆందోళన

★ డబ్బులు తీసుకుని భూముల రికార్డులను మార్చారని కార్యాలయం ముట్టడి

★ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్


కార్యాలయం ముందు భైఠాయించి ఆందోళన చేస్తున్న బాధితులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** మండల రెవిన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడుతు భూముల రికార్డులను మార్చేస్తున్నారని బాధితులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయం ముందు భైఠాయించి ఆందోళన చేశారు. కార్యాలయంలో అధికారుల అక్రమాలు తారస్థాయికి చేరుకున్నాయని మండిపడ్డారు.హొళగుందలో సర్వే నెంబర్ 424 ఏలో పెద్దల నుండి తనకు వారసత్వంగా వచ్చిన 1.47 ఎకరాల భూమిలో ఇతరులకు 0.53 ఎకరాలు విక్రయించగా మిగిలిన 0.94 ఎకరాలు భూమిని తన అన్న కుమారిని పేరుపైకి అనువంశికం చూపిస్తూ అక్రమంగా ఆన్‌లైన్‌లో మార్చారని తెలుసుకున్నా చంద్రశేఖర్‌గౌడ అనే రైతు రెవిన్యూ ఇన్స్‌ఫేక్టర్ దినోజ్‌కుమార్‌తో వాదనకు దిగారు.నేను విక్రయించిన భూమిలో బాధితులు ఇండ్లను కట్టుకుని నివాసం ఉంటున్నారని అధికారులు ఆన్‌లైన్‌లో మార్చేతప్పుడు ఆ ఇండ్లు కళ్ళకు కనిపించలేదానని ఆగ్రహం వ్యక్తం చేశారు.నాకు భార్యా పిల్లలు ఉన్నారని వారసత్వంగా అనువంశికం వస్తే వారికే వస్తుంది కదాఅని మా అన్న కుమారుడికి ఎలా వస్తుందని ప్రశ్నించారు.ఆదేవిధంగా మండల పరిధిలోని మూగుమాన్ గుందిలో సర్వే నెంబర్ 101 ఏలో 8.40 ఎకరాల భూమిలో 4.20 ఎకరాల భూమిని ఆదే గ్రామానికి చెందిన ఇతరులు ఆక్రమించుకున్నారని ఆ భూమి మా పెద్దలు సంపాదించిన భూమిని చెబుతూ గతంలో తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా వారి వద్ద మాముళ్ళు తీసుకుని భూమి రికార్డులను ఆన్‌లైన్‌లో ఎక్కించారని బాధితులు చెప్పారు.అవినీతి ఆక్రమాలకు పాల్పడుతూ మాముళ్ళ మత్తులో ఉగుతూ బాధితులకు అన్యాయం చేస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ పత్తికొండ డివిజన్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్,మండల అద్యక్షుడు కోగిలతోట వీరేశ్ డిమాండ్ చేశారు.ఎలాంటి విచారణ చేయకుండా కార్యాలయంలో కూర్చోని బాధితులకు అన్యాయం చేస్తూ ఆక్రమాలకు పాల్పడుతున్న అలాంటి ఆధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఆక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యాక్రమాన్ని ఉధృతంగా చేస్తామన్నారు.

ఈ విషయంపై ఆర్ఐ దినోజ్‌కుమార్‌ను మేజర్‌న్యూస్ వివరణ కోరగా ఎలాంటి ఆక్రమాలకు పాల్పడ లేదని రికార్డుల ప్రకారంగా చేశామన్నారు.



# డ్రంక్ డ్రైవ్‌లో 9మంది అరెస్టు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో శుక్రవారం ట్రాఫిక్ సీఐ గౌతమి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న 9మంది వాహనచోదకులను ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరుచగా జడ్జి వారికి రెండురోజుల రిమాండ్ విధించారు. దీంతో వారిని జిల్లా జైలు అధికారులకు అప్పగించారు.


పట్టుబడిన ముద్దాయిలు

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మధుసూదన్

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్ల గ్రామ శివార్లలో శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహన ఢీ కొనడంతో గంజహళ్లి గ్రామానికి చెందిన మధ సూదన(42) అనే వ్యక్తి మృతి చెందినట్లు సీఐ రామకృష్ణయ్య తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు..గంజహళ్లి గ్రామానికి చెందిన మధుసూదన్ గంజహళ్లి నుంచి గురువారం సాయంత్రం ఎమ్మిగనూరు కు తన స్వంత పనిపై వెళ్లాడు. అక్కడ పని ముగించుకొని గంజహళ్లి గ్రామానికి రాత్రి వయనమయ్యాడు. అయితే శుక్రవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వాహనం ఢీకొని గోనెగండ్ల లోని సివర్స్ కాలనీ సమీపంలో రోడ్డు పై శవమై పడిఉన్నాడు. దీన్ని గమనించిన వారు పోలీసులకు సమాచారం అందించారు. వారు శవాన్ని పరిశీలించి గంజహళ్లి గ్రామానికి చెందిన మధుసూదన్గా గుర్తించారు. మృతునికి భార్య సరస్వతి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుని భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మాజీ సర్పంచ్ మృతి టిడిపికి తీరని లోటు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మాజీ సర్పంచ్ రంగస్వామి మృతి టిడిపి పార్టీకి తమ కుటుంబానికి తీరనిలోటని టిడిపి నందికొట్కూర్ ఇన్చార్జ్ గౌరు వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం గుండెపోటుతో ఉప్పలపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గౌరు వెంకట్ రెడ్డి గురువారం ఫోన్ లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి శుక్రవారం గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అయ్య స్వామి టిడిపి నాయకులు మండల కన్వీనర్ గోవిందరెడ్డి నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి విజయుడు సర్కార్ శంషుద్దీన్ కాజా లొద్దిపల్లె నాగ స్వామి ఉయ్యాలవాడ రమణారెడ్డి ఉప్పలపాడు గ్రామ టిడిపి నాయకులు కృష్ణ నాగేశ్వర్ రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### సిపిఐ సీనియర్ నాయకుడు
# గౌండ భాష మృతి బాధాకరం : సిపిఐ నాయకులు


గౌండ భాష మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** పట్టణంలోని చిగురుమానుపేటకు చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు, డోన్ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ మున్ని భర్త గౌండ భాష(55) శుక్రవారం ఉదయం 10ః00 గంటల సమయంలో అక స్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం సిపిఐ పార్టీకి తీరనిలోటని సిపిఐ నాయకులు అన్నారు. గౌండ భాష మృతి చెందిన సమాచారం అందు కున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజినేయులు, సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, డోన్ మున్సిపల్ కౌన్సిలర్ పి.సుంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రాధా కృష్ణ, మోటా రాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి బి.నారాయణ, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్, ప్యాపిలి మండల సిపిఐ కార్యదర్శి పి.వెంకటేష్, క్రిష్ణగిరి మండల కార్యదర్శి ఖలీల్, సహాయ కార్యదర్శి సర్పంచ్ బొంతిరాళ్ళ జె.రవిమోహన్, డోన్ మండల సిపిఐ సహాయ కార్యదర్శులు హుస్సేన్‌పీరా, వరదరాజులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సూర్యప్రతాప్, సీసంగుంతల సిపిఐ నాయకులు జి.పృధ్వికుమార్, మనోహర్, జి.రామకృష్ణ, మల్లెంపల్లి రంగస్వామి, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు అబ్బాస్, పుల్లయ్య, ఏపి మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సెమిమ్‌బేగం, లక్ష్మిదేవి, ప్రమీల, సిపిఐ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు గౌండ భాష మృతదేహంపై ఎర్ర జెండాను కప్పి ఘనంగా నివాళులు అర్పించారు.

సూర్య

శనివారం | 27 జులై 2024

# వార్డుల్లో పర్యటించిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 27వ వార్డులో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ఇన్‌చార్జి దస్తగిరి, కౌన్సిలర్ జైనాబిలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ దేవనగర్‌లో రోడ్లు, కాల్వలు, వీధిలైట్లు సరిగ్గా లేవని ప్రజలు తెలపడంతో వెంటనే అధికారులకు సమస్యలను తెలియజేసి వాటిని పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా ఖాళీ స్థలాలలో మురికి నీరునిల్వ ఉండడంతో అక్కడ నివశించే ప్రజానీకానికి సోకే అవకాశం ఉందని ఎవరికైతే ఖాళీ స్థలాలు ఉన్నాయో వారు వెంటనే నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ హాస్టల్‌ను, పాఠశాలను, చిన్న ఆసుపత్రిని అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరిగింది. సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది.


27వ వార్డులో కాలువలను పరిశీలిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

# బదిలీపై వెళ్లిన ఉద్యోగికి సత్కారం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె యూనియన్ బ్యాంకు నందు గత మూడు సంవత్సరాలుగా క్యాషియర్‌గా విధులు నిర్వహించిన అబ్దుల్‌కు బదిలీ కాగా యూనియన్ బ్యాంకు సిబ్బంది వారిని శాల్వకప్పి పూలమాలలతో సత్కరించారు. అబ్దుల్ పనిచేసినంత కాలం నిబద్ధతతో ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించారని ఉద్యోగరిత్యా బదిలీలు తప్పవని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది దస్తగిరి, జాఫర్ హుసేన్, మధు, శ్రీకాంత్, ఖాజా, హుసేన్, బ్యాంకు మిత్రలు రాజేష్, ప్రభాకర్, మద్దిలేటిస్వామి, ఇమామ్ హుసేన్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.


అబ్దుల్‌ను సత్కరిస్తున్న బ్యాంకు సిబ్బంది

# ఇన్‌ఛార్జీ ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎర్ర నాగప్ప

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** తుగ్గలి మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షునిగా శుక్రవారం ఎర్రనాగప్ప బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని నెలల క్రితం ఎంపీపీ పదవికి హనుమరాజ్ ఆదెమ్మ రాజీనామా చేయడంతో జిల్లా ఉన్నతాధికారులు ఇన్‌చార్జిగా ఎంపీపీగా ఎర్రనాగప్పన నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వైకాపా పార్టీ నాయకుల ఒప్పందం మేరకు రెండున్నరేళ్లు పగిడిరాయి ఎంపీటీసీ మెంబర్ హనుమరాజు ఆదెమ్మ ఎంపీపీ ఉండాలని, ఆ తర్వాత శభాష్‌పురం మాజీ సర్పంచ్ హనుమంతు భార్య రామాంజనమ్మ ఎంపీపీగా ఉండాలని ఒప్పందం చేసుకున్నారు. దీంతో ఎంపీపీ ఎన్నిక జరిగే వరకు జొన్నగిరి ఎంపీటీసీ-2 ఎర్రనాగప్పను ఇన్‌చార్జి ఎంపీపీగా నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలు తీసుకున్నారు. శుక్రవారం ఎంపీడీవో విజయమ్మ, మండల పరిషత్ ఉద్యోగులు ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రనాగప్పను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ తనకు పదవి ఉన్నన్ని రోజులు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.



# భక్తి శ్రద్ధలతో మౌలాలి స్వామి జీఆర్ఎస్ ఉత్సవాలు

**మహానంది, మేజర్ న్యూస్:** మహానంది మండలంలోని గాజులపల్లి, బుక్కాపురం గ్రామాలలో జీఆర్ఎస్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మౌలాలి స్వామికి ప్రత్యేక అలంకారాలు, పూల సూచికలతో అలంకరించి ప్రత్యేక పాతేహాలు సమర్పించారు. అనంతరం ఆయా గ్రామాలలో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ప్రజలు పూజలలో పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక నివేధనలు సమర్పించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా మహానంది ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.


పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

పాకిస్తాన్ ముష్కరులపై భారతదేశం సాధించిన విజయం

# కార్గిల్ విజయ్ దివస్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో కళాశాల ఎన్‌సిసి ఆధ్వర్యంలో 25 సంవత్సరాలు పూరిత చేసుకున్న కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా డివిజనల్ పోలీస్ అధికారి రవీంద్రనాథ్ హాజరయ్యారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ 1999లో జరిగిన యుద్ధం దాదాపు 60రోజులు జరిగింది ఆ తరువాత భారతీయ సైన్యం ఘనమైన విజయాన్ని సాధించిందని మన సైనికులు వీరోచితంగా పోరాడి అద్భుతమైన విజయాన్ని సాధించారన్నారు. ఈసందర్భంగా ప్రతి సంవత్సరం మన సైనికుల వీరోచిత పోరాటానికి ప్రతిగా ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. సరిహద్దు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్, చైనా ఎప్పుడు మన దేశ భూభాగాన్ని ఆక్రమించుకుందామా అనే ఆలోచిస్తూ దుర్మార్గమైన పనులు చేస్త ఉంటారన్నారు. కార్గిల్ దివస్ పాకిస్తాన్ ముష్కరులపై దాడిచేసి సాధించిన విజయం కాబట్టి విద్యార్థులు ఈకార్యక్రమాన్ని స్ఫూర్తిని


హాజరైన ఎన్‌సీసీ విద్యార్థులు



కార్గిల్ విజ్ దివస్ ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎస్పీ రవీంద్రనాథ్

పొందాలన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ దుర్భుద్ధితో మోసంతో భారతదేశంపై తిరుగుబాటు చేసినప్పుడు మన సైన్యం వీరోచితంగా పోరాడారన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని యుద్ధాలు మనకు కొత్తకాదు తిరుగుబాటు విప్లవాలు


మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి

మనము బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడుతూ వస్తూ ఉన్నామన్నారు. ఎంతో మంది బలిదానాలు చేశారన్నారు. నేడు దేశాన్ని మత్తు పదార్థాలు పట్టిపీడిస్తూ ఉన్నాయన్నారు. విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలన్నారు. అనంతరం కార్గిల్ దివస్ ర్యాలీని డిఎస్పీ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సుబేదార్ సరోజ్‌కుమార్, సుమంత్ , లలితా సరస్వతి, శివన్న, లక్ష్మీదుర్గ, రమణమ్మ, రూట్‌మేరీ, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అభివృద్ధి లక్ష్యంగా పాలన చేయాలి

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** చంద్రబాబు అభివృద్ధి లక్ష్యంగా పాలన అందిస్తే వేల మందికి ఆదాయం వస్తుందని, 164 సీట్ల తో గెలిచాం అనుకునేదాని కన్నా గతంలో జగన్ కన్నా 13 సీట్లు మాత్రమే ఎక్కువ వచ్చాయని జాగ్రత్తగా పనిచేసుకుపోతేనే రాష్ట్ర భవిష్యత్ వుంటుందని మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఓ ప్రకటన ద్వారా అయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాష్ట్రానికి జగన్ ఒక్కడైతే ప్రతి గ్రామం లో నలుగురు జగన్ లు తయారయ్యారని, వీరితోనే రాష్ట్రం నాశనం అయ్యిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు జగన్ ని వ్యతిరేకించినా అధికారులు, పోలీసులు జగన్ పాలనలో బాగా సంపాదించుకున్నారు. వైఎస్ఆర్ పార్టీ వారికి వాళ్ళు ఉచితంగా పనిచేయలేదు వారితో వాటాలు పంచుకొన్నారని ఆరోపించారు. జగన్ పాలన పై ప్రజల్లో వ్యతిరేకత కన్నా... భయం వచ్చింది. అందుకే చంద్రబాబు పై ప్రజలకు ప్రేమ వచ్చిందన్నారు. జగన్, జగన్ చుట్టూ వున్న నాయకులకు వారిపై వున్న కేసులు, రాబోయే కేసులే వారికి రాజకీయ భవిష్యత్ లేకుండా చేస్తాయన్నారు. విజన్ తో కూడిన అభివృద్ధి చేస్తారని రాష్ట్ర ప్రజలు ఆశాభావంలో ఉన్నారన్నారు.

దేశాయి చెరువుకు

# నీరు విడుదల

**ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ ప్రతినిధి :** నందవరం మండలం హాలహర్వి గ్రామ పంచాయతీ దేశాయి చెరువుకు ఎల్ఎల్సీ కాలువ ద్వారా నీరు విడుదల చేసిన ఇరిగేషన్ ఈఈ ,డిఈ,ఏ ఈలకు హాలహర్వి గ్రామ పంచాయతీ రైతుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ ఎల్.ఎల్.సి డైరెక్టర్ గడ్డం లక్ష్మీ నారాయణరెడ్డి శుక్రవారం తెలిపారు. గత ఏడాది నుండి నీరు లేక ఇబ్బంది పడిన రైతులకు ఇది ఒక శుభ పరిమాణం అన్నారు. కనీసం 15 రోజులు నీరు విడుదల చేసి హాలహర్వి రైతులను ఆదుకోవాలని కోరారు. గత ఏడాది నీరు లేనప్పుడు అధికారులను కోరగా కాలువకు నీటిని విడుదల చేస్తూనే చెరువులు నింపుకోవాలని సూచించారని, దేశాయి చెరువును నింపి రైతులకు ఏ ఇబ్బందులు లేకుండా చేయవలసిందిగా అధికారులను కోరారు.

బెంగుళూరు నుంచి కర్నూలుకు

# విమాన సర్వీస్ పునరుద్ధరణ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** బెంగుళూరు నుంచి కర్నూలుకు విమాన సర్వీస్ పునరుద్ధరణ జరిగినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లా పరిధిలోని ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి గతంలో ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానాయ సంస్థ బెంగళూరు నుంచి కర్నూలుకు సర్వీస్ నడిపేదని కొన్ని అనివార్య కారణాల వల్ల విమాన సర్వీస్ రద్దు చేయడం జరిగిందని, దీంతో బెంగుళూరు నుంచి కర్నూలుకు వచ్చే విమాన ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లడంతో బెంగళూరు నుంచి కర్నూలుకు విమాన సర్వీస్‌ను పునరుద్ధరించినట్లు ఆమె తెలిపారు. ఆగస్టు 18వ తేదీ నుంచి సోమ, బుధ, శుక్రవారాలలో నడుస్తుందని వివరించారు. ఓర్వకల్లు విమానశ్రయం అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నామని రన్‌వే వెడల్పు, పొడగింపుకు రాత్రి వేళల్లో విమానాలు ల్యాండ్ అయ్యేందుకు అవసరమయ్యే విద్యుద్దీకరణ పనులకు రూ.113కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని వాటి మంజూరుకు కూడా కృషి చేస్తున్నామని శబరి వివరించారు.

# గ్రామాలలో పారిశుధ్య నిర్మూలనకై చర్యలు

## - జిల్లా పంచాయతీ అధికారిణి మంజులవాణి

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గ్రామాలలో పారిశుధ్య నిర్మూలనకై పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిణి మంజులవాణి తెలిపారు. పారిశుధ్య పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆమె బండిఆత్మకూరు గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీ.పీ.వో మంజులవాణి మాట్లాడుతూ పారిశుధ్య పక్షోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 10వ తేది వరకు పారిశుధ్య నిర్మూలనపై ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున డ్రైనజీ సమస్యలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచనలు చేశారు. శానిటేషన్, మురికి కాలువ పారి శుధ్యం, గ్రామాలలో ఎక్కడా నీరు ఉండకూడదన్నారు.


ఆక్రమించిన డ్రైనేజీని పరిశీలిస్తున్న డీపీవో మంజులావాణీ


ఈర్నపాడు గ్రామంలో డ్రైనేజీ పనులను నిర్వహిస్తున్న సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి

బండిఆత్మకూరులో డ్రైనేజీ కాలువలపై కట్టిన అక్రమ కట్టడాలను పరిశీలించి వాటిని తొలగించాలని పంచాతీ కార్యదర్శి నటరాజ్‌కు సూచించారు. గ్రామాలలో గ్రామ సభల ద్వారా ప్రత్యేకంగా పారిశుధ్యంపై ఫ్రజల నుండి వినతులు తీసుకొని వాటిని పరిష్కరించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ జిక్రియా తదితరులు పాల్గొన్నారు.

**- గ్రామాలలో ముమ్మరంగా పారిశుధ్య పనులు**

మండలంలోని ఈర్నపాడు గ్రామంలో సర్పంచ్ వెంకటలక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్‌హక్ ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులు, పేరుకుపోయిన చెత్తచెదారంను తొలగించారు. జి.సి.పాలెం గ్రామంలో ఉపసర్పంచ్ చిన్నలింగారెడ్డి ఆధ్వర్యంలో పిచ్చిమొక్కలు తొలగించి కాలువలలో పూడిక తీయించి దోమల నివారణకు ఫాగింగ్‌చేసారు. ఏ.కోడూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు ఆధ్వర్యంలో పిచ్చిమొక్కలను తొలగించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

## – సర్పంచ్ మెట్ల సరళ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని కోవెలకుంట్ల మేజర్ పంచాయితి సర్పంచ్ మెట్ల సరళ అన్నారు. శుక్రవారం కోవెలకుంట్లలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా కోవెలకుంట్లలోని పలుచోట్ల మొక్కలు నాటడంతో పాటు ఖాళీ స్థలాలలో నీరు నిల్వవున్న చోట ఆయిల్ బాల్స్‌ను వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికపుడు తీసుకోవాలని దోమలు వ్యాప్తి చెందితే అంటురోగాలు ప్రబలే ప్రమాదముందన్నారు. ఉప సర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఖాళీ స్థలాలను గుర్తించి వారికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఖాళీ స్థలాలలో గుంతలు లేకుండా పూడ్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికపుడు పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.


మొక్కలు నాటుతున్న సర్పంచ్, అధికారులు

ఇంచార్జి ఈఓ గోపినాథ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు బాధ్యతగా గుర్తించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని గ్రామ పంచాయితికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, ఆశా వర్కర్లు, హెల్త్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### శాంతిరాం హాస్పిటల్‌లో

# అరుదైన శస్త్ర చికిత్స



**పాణ్యం, మేజర్‌న్యూస్:** శాంతి రామ్ హాస్పిటల్స్ నందు రామాపురం గ్రామానికి చెందిన హుస్సేన్, శ్రావణి నా కుమారుడు లలిత్‌కుమార్ 16 నెలల బాలుడు ఆయాసంతో బాధపడుతుండగా, బాబు తల్లిదండ్రులు చాల హాస్పిటల్స్ చూపించారు అయినా బాట ఆయాసం తగ్గలేదు. దానితో బాబు తల్లిదండ్రులకు శాంతిరాం హాస్పిటల్స్‌కి వెళ్ళమని కొందరు సూచించారు. దానితో బాబు తల్లిదండ్రులు శాంతిరాం హాస్పిటల్ నందు పిడియాట్రిక్ సర్జన్ డాక్టర్ రవీందర్‌ను కలవడం జరిగింది. డాక్టర్ గారి సూచనమేరకు X-రే మరియు సిటీ స్కాన్ తీయించారు అందులో బాబుకు (Bronchogenic cyst) ఊపిరితిత్తులలో గడ్డ ఉందని తెలిసింది.



ఊపిరితిత్తుల ఆపరేషన్ చేయడం అత్యంత క్లిష్టమైన ఆపరేషన్‌ను ఒక టీంగా చేయడం జరిగింది. ఈ ఆపరేషన్‌కు 3 గంటలపైగా చేయడం జరిగింది. ఆపరేషన్ చేసిన వైద్యులు పిడియాట్రిక్ సర్జన్ డాక్టర్ రవీందర్, CTVS సర్జన్ (కార్డియోథొరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్) డాక్టర్ మురళిహరీష్ మరియు కార్డియాక్ అనస్తీయాసిస్ట్ డాక్టర్ చెన్నకేశవ గారి ఆధ్వర్యంలో (thoracotomy bronchogenic cyst excision) ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేసారు. ఈ ఆపరేషన్ కార్పొరేట్ హాస్పిటల్స్ లో మూడు నుండి నాలుగు లక్షలవరకు అవుతుంది. మన శాంతిరాం హాస్పిటల్ నందు ఆరోగ్య శ్రీ (NTR వైద్యసేవ) ద్వారా 19 తేదీన ఉచితంగా ఆపరేషన్ చేయడం జరిగింది. ఇప్పుడు బాలుడు త్వరగా కోలుకున్న బాలుడును ఈరోజు డీఛార్జి డిశ్చార్జ్ చెయ్యడం జరిగింది.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : తహశీల్దార్



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తాసిల్దార్ నటరాజ్ అన్నారు. శుక్రవారం హుస్సేనాపురం గ్రామంలో పారిశుద్ధ్యన్ని పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రజల కుండా చర్యలు తీసుకోవాలని దోమలు వృద్ధి చేయకుండా గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని అన్నారు. మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయాలని మురుగు కాలువలో ఉన్న త్రాగునీరు పైపుకు మరమ్మత్తులు చేయించాలని సచివాలయం దగ్గర పట్టా భూమిలో నీరు నిల్వ ఉండడంతో యజమానికి మీరు నిల్వ ఉండకుండా మట్టి తోలుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది ఏఎన్ఎమ్‌లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంపికకు

# దరఖాస్తుల ఆహ్వానం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన సీనియర్ మోస్ట్ స్కూల్ అసిస్టెంట్లు, వ్యాయామ ఉపాధ్యా యులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత ధృవీకరణ పత్రాలతో 29వతేదీ లోపు దరఖాస్తులను అందించాలన్నారు.

# అవసరం మేరకే రైతులు రసాయన ఎరువులు వాడాలి

**కోడుమూరు, మేజర్న్యూస్:** మండంలోని రైతులు అవస మేరకే రసాయన ఎరువులు వాడాలని, అధిక మోతాదులో రసాయన ఎరువులను వాడరాదని మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ తెలిపారు. శుక్రవారం కోడుమూరు మండలంలోని గోరంట్ల, వెంకటగిరి గ్రామ పొలాలను రైతులతో, రైతు సేవా కేంద్రం సిబ్బందితో కలిసి మండల వ్యవసాయ అదికారి రవిప్రకాష్ పంట పొలాలను పరిశీలించారు. పంటలకు వాడే మందుల గురించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన తెలియజేశారు. మండలంలో ఎక్కువగా పత్తి, కంది, ఆముదం, సద్ద, వేరుసెనగ పంటలను రైతులు సాగు చేశారని అన్నారు. ప్రతి పంటలో ఇప్పుడే ఎటువంటి పురుగు మందులు స్ప్రే చేయాల్సిన అవసరం లేదని, ఒకవేళ సన్న దోమ గాని పురుగు గాని కనిపించిన ఎడల వేప నూనె గాని లేదా అస్సిపేట్ స్ప్రే చేసుకోవాలన్నారు. ప్రతి పైరుకు ఇప్పుడు 40 రోజుల వయసు ఉంది కాబట్టి భూమి మందులు 14-35-14, గాని వేరే ఏదైనా కాంప్లెక్స్ ఎరువుగాని ఎకరాకి ఒక బస్తా చొప్పున వాడుకోవచ్చని తెలిపారు. వేరే రకమైన రసాయనక ఎరువులు వేయదలుచుకున్న రైతులు మీ గ్రామంలోనే ఉన్నటువంటి రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి వేయవలసిందిగా ఆయన తెలిపారు.



ఆముదంలో అక్కడక్కడ పచ్చపురుగు కనబడతుందన్నారు. దానికి ఆస్పేటు 500 గ్రామ్స్ మరియు ఫినాల్ఫాస్ 500ml ఒక ఎకరానికి బంకమందు కలిపి స్ప్రే చేసుకోవాలన్నారు. అలాగే కొర్ర, సద్దా, కంది పంటలలో ఎటువంటి రసాయనిక పురుగు మందులు స్ప్రే చేయవలసిన అవసరం లేదని రైతులకు తెలిపారు. అవసరమైన మేరలోనే రైతులు రసాయనక ఎరువులు వేయాలన్నారు. మండలంలోని రైతులు పురుగుమందులు ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎక్కువ స్ప్రే చేయాల్సిన అవసరం లేదని,అలాగే పూత మందులు కూడా ఏవి కూడా పంటలలో స్ప్రే చేయవలసిన అవసరం లేదని రైతులకు తెలిపారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది రాజేష్, కౌలుట్ల, ప్రదీప్, రైతులు పాల్గొన్నారు.

# వీరసైనికుల త్యాగాలను స్మరించుకుందాం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** దేశం కోసం పోరాడి అమరులైన వీర సైనికుల త్యాగాలను భారతీయులందరూ స్మరించుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్యవేది కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత అన్నారు. శుక్రవారం


నివాళులర్పిస్తున్న దృశ్యం

నగరంలోని 489వవార్డు రోజా వీధిలో 25వ కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా అమరులైన వీరసైనికుల త్యాగాలను స్మరించుకుంటూ కొవ్వొతులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీసాల సుమలత మాట్లాడుతూ దేశ రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ దేశ రక్షణే తమ ఊపిరిగా జీవిస్తున్న భారత సైనికులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నాగన్న, రాముడు, ఖాదర్, విశ్వదిరాం, శేషమ్మ, లలిత, కర్రమ్మ పాల్గొన్నారు.

# విద్యార్హత ఉన్నవారినే నియమించాలి


భాస్కర్‌నాయుడు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఖచ్చితంగా నర్సింగ్ స్టాఫ్, ఏఎన్ఎం ఫార్మసీ, ఓటీ, ల్యాబ్, అనస్తీషియా టెక్నీషియన్లుగా తగిన విద్యార్హత ఉన్నవారినే తీసుకోవాలని ఫ్లోరెన్స్ నైటింగేట్ నర్సెస్-నర్సింగ్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చాలా హాస్పిటల్స్‌లో ఎలాంటి విద్యార్హత లేకుండానే సిబ్బందిని నియమిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. దీనిపై జిల్లా వైద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మురుగునీటికి చోటిస్తే దోమకాటు తప్పదు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ప్రజలు మురుగునీటికి చోటు ఇస్తే దోమకాటుకు గురికావాల్సి వస్తుందని నగర పాలక అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ అన్నారు. శుక్రవారం నగర వ్యాప్తంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహిచి సచివాలయ కార్యదర్శుల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో పాతటైర్లు, బాటిళ్లు, కుండీలు గచ్చు ంటి వాటిల్లో నిరుపయోగంగా ఉన్న నీటిని వెంటనే తొలగించాలని కోరారు. అలాగే వినియోగించే నీళ్లపై తప్పనిసరిగా మూతలు ఉంచాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.


మందు పిచికారీ చేస్తున్న దృశ్యం

# కాచి చల్లారిన నీటిని తాగాలి


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ప్రస్తుత సీజన్‌లో కాచి చల్లార్చిన నీటిని తాగాలని డీఈఎంఓ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం శరీన్‌నగర్ పరిధిలోని కేశవరెడ్డి, మారుతి స్కూల్‌లో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నీరు కలుషితం కావడం వల్ల ప్రజలు డయేరియాకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. భోజనం చేసే ముందు ప్రజలు చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పర్వీన్‌తబసుం, చంద్రశేఖర్, పాఠశాల హెచ్ఎం మురళిమోహన్, ఉపాధ్యాయ బృందం, ఆరోగ్య కార్యకర్త అనురాధ, ఆశాకార్యకర్త రేణుక పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని పలు పాఠశాలలను మండల విద్యాధికారి ఎం.శ్రీనివాసులు తనిఖీ చేశారు. రేమదూరు పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అన్ని రికార్డులు సరిగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. పుసులూరు ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. నీలం రామచంద్రయ్య మెమోరియల్ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం తిన్నారు. 10వతరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు బోధన చేయాలన్నారు.


మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న దృశ్యం

# హెపటైటిస్‌పై అవగాహన అవసరం

**కర్నూలు, మేజర్‌న్యూస్:** హెపటైటిస్‌పై అవగాహన ఎంతో అవసరమని విశ్వభారతి వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ డి.కాంతరెడ్డి అన్నారు. శుక్రవారం విశ్వభారతి వైద్యకళాశాలలో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్విజ్, పోస్టర్‌ప్రజంటేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మునిరుద్దీన్, డాక్టర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

# TSPSC Group-I Group-II Exams

# తెలంగాణా జాగ్రఫీ

తెలంగాణ జనాభా

- ❍ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు 2014, జూన్ -02
- ❍ తెలంగాణ రాష్ట్ర వైశాల్యం : 1,12,077 చ.కి.మీ.
- ❍ మానవ వనరులను జనాభా అని కూడా పిలుస్తారు.
- ❍ జనాభా అనేది వ్యక్తుల పూర్తి సమూహం
- ❍ జనాభా లక్షణాల గురించి అధ్యయనం చేసే శాస్త్రం డెమోగ్రఫీ
- ❍ 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా : 3,50,03,674
- ❍ తెలంగాణ పురుష జనాభా : 1,78,11,633 (50.31%)
- ❍ తెలంగాణ స్త్రీ జనాభా : 1,73,92,041 (49.69%)
- ❍ తెలంగాణ పట్టణ జనాభా : 1,36,08,665 (38.9%)
- ❍ తెలంగాణ గ్రామీణ జనాభా : 2,13,95,009 (61.1%)
- ❍ తెలంగాణ ట్రాన్స్‌జెండర్లు : 58,264 (0.16%)
- ❍ తెలంగాణ ఎస్సీ జనాభా : 54,08,800 (15.5%)
- ❍ తెలంగాణ ఎస్టీ జనాభా : 31,77,940 (9.1%)
- ❍ 1961లో తెలంగాణ జనాభా : 1,26,94,581
- ❍ 2001లో తెలంగాణ జనాభా : 3,09,87,271
- ❍ 2011లో తెలంగాణ జనాభా : 3,50,03,674
- ❍ భారతదేశ జనాభాలో తెలంగాణ జనాభా శాతం 2.89%
- ❍ భారతదేశ జనాభాలో తెలంగాణా జనాభా స్థానం 12
- ❍ 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక జనాభా గల జిల్లా : హైదరాబాద్ 39,43,323
- ❍ అత్యల్ప జనాభా గల జిల్లా : ములుగు 2,94,671

**జనసాంద్రత :**

- ❍ ఒక చదరపు కిలోమీటరు వైశాల్యంలో నివసించే సగటు జనాభాను జనసాంద్రత అంటారు.
- ❍ జనసాంద్రత = మొత్తం జనాభా / మొత్తం విస్తీర్ణం
- ❍ 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో జనసాంద్రత 312.
- ❍ 2011 జనాభా లెక్కల ప్రకారం అధిక జనసాంద్రత గల జిల్లా హైదరాబాద్ 18161
- ❍ అల్ప జనసాంద్రత గల జిల్లా ములుగు (71)
- ❍ 2011 ప్రకారం భారతదేశ జనసాంద్రత 382 ఉంటే తెలంగాణ జనసాంద్రత 312 ఉన్నది. అంటే జాతీయ జనసాంద్రత కంటే తెలంగాణ జనసాంద్రత తక్కువ.
- ❍ లింగ నిష్పత్తి / స్త్రీ పురుష నిష్పత్తి (సెక్స్ రేషియో) :
- ❍ ప్రతి 1000 మంది పురుషులకు గల స్త్రీల సంఖ్యను తెలిపేది లింగ నిష్పత్తి.
- ❍ లింగ నిష్పత్తి = స్త్రీల సంఖ్య /పురుషుల సంఖ్య ×1000
- ❍ 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక లింగ నిష్పత్తి గల జిల్లా నిర్మల్ (1046)
- ❍ అత్యల్ప లింగ నిష్పత్తి గల జిల్లా రంగారెడ్డి (950)
- ❍ 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ లింగ నిష్పత్తి 940 ఉంటే తెలంగాణలో 988 ఉంది.
- ❍ 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ లింగ నిష్పత్తి కంటే తెలంగాణ లింగ నిష్పత్తి ఎక్కువ.

**అక్షరాస్యత :**

- ❍ ఒక వ్యక్తిని అక్షరాస్యుడిగా పరిగణించాలంటే 7 సం.లు పైబడినవారు ఏదైనా గుర్తించిన భాషలో చదవడం, రాయడంతో పాటు అర్థం చేసుకునే వారిని అక్షరాస్యులుగా భావిస్తారు.
- ❍ అక్షరాస్యత రేటు = 7 సం.ల కంటే ఎక్కువ వయస్సు కలిగిన అక్షరాస్యత జనాభా /మొత్తం జనాభా ×100
- ❍ 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ అక్షరాస్యత 66.54%
- ❍ పురుష అక్షరాస్యత : 75.04%
- ❍ స్త్రీల అక్షరాస్యత : 57.99%
- ❍ పట్టణ అక్షరాస్యత : 91.09%
- ❍ గ్రామీణ అక్షరాస్యత : 57.30%
- ❍ 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక అక్షరాస్యత గల జిల్లా : హైదరాబాద్ (83.25%)
- ❍ అత్యల్ప అక్షరాస్యత గల జిల్లా : జోగులాంబ గద్వాల (49.9%)
- ❍ నారాయణ పేట (49.9%)
- ❍ 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ అక్షరాస్యత 73.3% ఉంటే తెలంగాణలో 66.54% ఉంది.
- ❍ 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ అక్షరాస్యత కంటే తెలంగాణ అక్షరాస్యత తక్కువ
- ❍ 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ గ్రామీణ అక్షరాస్యత కంటే పట్టణ అక్షరాస్యత ఎక్కువగా ఉంది.

తెలంగాణ జనాభా

**1. తెలంగాణలో పిల్లల లింగ నిష్పత్తి ఎక్కువగా గల జిల్లా?**
1. సంగారెడ్డి 2. భద్రాద్రి కొత్తగూడెం
3. నిజామాబాద్ 4. కొమ్రుంభీం ఆసిఫాబాద్

**2. షెడ్యూల్ తెగలలో అధిక జనాభా కలిగిన తెగ ఏది?**
1. బంజారా (లంబాడీలు) 2. కోయలు
3. గోండులు 4. ఎరుకుల

**3. క్రింది వానిలో అత్యల్ప జనాభా కలిగిన జిల్లాలు ఆరోహణ క్రమంలో గుర్తించండి?**
1. సిరిసిల్ల, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు
2. ఆసిఫాబాద్, ములుగు, భూపాలపల్లి, సిరిసిల్ల



## తెలంగాణ జనాభా

3. ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్, సిరిసిల్ల
4. భూపాలపల్లి, ఆసిఫాబాద్, సిరిసిల్ల, ములుగు

**4. రాష్ట్రంలో లింగ నిష్పత్తి ఎక్కువగా గల జిల్లా**
1. నిజామాబాద్ 2. జగిత్యాల
3. కామారెడ్డి 4. నిర్మల్

**5. క్రింది వాటిని జతపరుచుము**

| తెగ | నివసించే ప్రదేశం |
|---|---|
| 1. చెంచులు | ఎ. ఖమ్మం |
| 2. కొండరెడ్డి | బి. ఆసిఫాబాద్ |
| 3. అంథ్ | సి. మహబూబాబాద్ |
| 4. కోయ | డి. నాగర్ కర్నూల్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

**6. క్రింది వాటిని పరిశీలించుము**
ప్రతిపాదన (ఎ) – 7 సం.ల పైన ఉన్న వ్యక్తి చదవడం, రాయడం వచ్చి ఉంటే అతడిని అక్షరాస్యుడిగా గుర్తిస్తారు
కారణం (ఆర్) – మొత్తం అక్షరాస్యులు / మొత్తం జనాభా ×1000 = అక్షరాస్యత
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**7. తెలంగాణ రాష్ట్ర జనాభా (2001-11) వృద్ధి రేటు, దేశ జనాభా వృద్ధి రేటు (2001-11)తో పోలిస్తే?**
1. జాతీయ వృద్ధి రేటుకు సమానం
2. జాతీయ వృద్ధి రేటుకు ఎక్కువ
3. జాతీయ వృద్ధి రేటుకు తక్కువ
4. జాతీయ వృద్ధి రేటుకు రెండింతలు ఎక్కువ

**8. 2011 జనగణన ఎవరితో ప్రారంభం అయినది?**
1. ప్రణబ్ ముఖర్జీ 2. రామ్‌నాథ్ కోవింద్
3. అబ్దుల్ కలాం 4. ప్రతిభా పాటిల్

**9. భారతదేశ జనాభాలో తెలంగాణ రాష్ట్ర జనాభా % ఎంత?**
1. 4.89% 2. 3.89%
3. 2.89% 4. 5.89%

**10. రాష్ట్రంలో అత్యధిక జనాభా గల జిల్లాలు అవరోహణ క్రమంలో గుర్తించండి?**
1. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, నల్గొండ
2. నల్గొండ, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్
3. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, నల్గొండ
4. నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్

**11. క్రింది వాటిని పరిశీలించుము**
ప్రతిపాదన (ఎ) – సగటు వెయ్యి మంది పురుషులు గల స్త్రీల సంఖ్యను స్త్రీ పురుష నిష్పత్తి అంటారు.
కారణం (ఆర్) – రాష్ట్రం స్త్రీ పురుష నిష్పత్తి 988:1000
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**12. రాష్ట్రంలో తక్కువ జనసాంద్రత గల జిల్లా?**
1. వనపర్తి 2. నాగర్ కర్నూల్
3. జయశంకర్ భూపాలపల్లి 4. ములుగు

**13. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు ఎక్కువగా గల జిల్లాలు ఏవి?**
1. ఖమ్మం, హైద్రాబాద్, నల్గొండ
2. ఖమ్మం, సూర్యాపేట, మేడ్చల్, మల్కాజ్‌గిరి
3. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట
4. ఖమ్మం, హైద్రాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి

**14. రాష్ట్రంలో పట్టణ జనాభా శాతం తక్కువగా గల జిల్లా?**
1.వరంగల్ అర్బన్
2. జయశంకర్ భూపాల పల్లి 3. మహబూబాబాద్
4. వరంగల్ రూరల్

**15. మొత్తం శ్రామికులను పరిగణనలోకి తీసుకుంటే శ్రామికులు ఎక్కువగా గల జిల్లాలు ఏవి?**
1. హైద్రాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, జనగామ
2. హైద్రాబాద్, రంగారెడ్డి, జగిత్యాల
3. కొమురంభీం, ఆసిఫాబాద్, జనగామ, రాజన్న సిరిసిల్ల
4. జగిత్యాల, హైద్రాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి

**16. రాష్ట్రంలో ఎస్.టి. జనాభా శాతం ఎక్కువగా గల జిల్లా?**
1. భద్రాద్రి కొత్తగూడెం 2. మహబూబాబాద్
3. ఖమ్మం 4. వరంగల్ రూరల్

**17. క్రింది వాటిని పరిశీలించుము**
ప్రతిపాదన (ఎ) : ఒక చదరపు కిలోమీటరు ప్రాంతంలో నివసించే జనాభాను జనసాంద్రత అంటారు.
కారణం (ఆర్) : రాష్ట్ర సగటు జనసాంద్రత 312 చ.కి.మీ.కి
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**18. క్రింది వానిలో సరైన ప్రవచనాలను గుర్తించండి**
ఎ. 2011 జనగణన లెక్కల నినాదం 'అవర్ సెన్సస్ అవర్ ఫ్యూచర్'
బి. 2011 జనగణన రిజిస్ట్రార్ జనరల్ – చంద్రమౌళి
సి. 2021 జనాభా లెక్కల డిజిటల్ సేకరణ కనసాగుతోంది.
డి. 2021 జనాభా లెక్కల రిజిస్ట్రార్ వివేక్ జోషి
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**19. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా ఎంత?**
1. 3,50,03,674 2. 3,50,33,674
3. 2,50,03,764 4. 3,50,03,476

**20. 2001-11 మధ్య తెలంగాణలో అదనంగా పెరిగిన జనాభా ఎంత?**
1. 40.0 లక్షలు 2. 40.2 లక్షలు
3. 50.0 లక్షలు 4. 50.2 లక్షలు

**21. 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ అక్షరాస్యత కంటే రాష్ట్ర అక్షరాస్యత?**
1. ఎక్కువ 2. తక్కువ
3. దాదాపు సమానం 4. ఏదీకాదు

**22. జనాభా అంటే?**
1. మానవ వనరులు
2. వ్యక్తుల పూర్తి సమూహం 3. మానవవనరుల సమూహం 4. పైవన్నీ

**23. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభాలో తెలంగాణ జనాభా శాతం?**
1. 2.89% 2. 2.20%
3. 1.8% 4. 1.4%

**24. ప్రతి 1000 మంది పురుషులకు గల స్త్రీల సంఖ్యను ఏమంటారు?**
1. స్త్రీ, పురుష నిష్పత్తి 2. లింగ నిష్పత్తి
3. సెక్స్ రేషియో 4. పైవన్నీ

జవాబులు :
1)2, 2)1, 3)3, 4)4, 5)2, 6)1, 7)3, 8)4, 9)3, 10)1, 11)2, 12)4, 13)3, 14)4, 15)1, 16)2, 17)1, 18)4, 19)1, 20)2, 21)2, 22)4, 23)1, 24)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ,
హైదరాబాద్.

# గోనెగండ్లకు చేరిన ఎల్లెల్సీ నీరు

- కోడుమూరు తాగునీటికి విడుదల - గోనెగండ్ల, అలువాల ఎస్ఎస్ ట్యాంక్లకు, కుంటలకు నీరు విడుదల


గోనెగండ్ల చేరిన ఎల్లెల్సీ నీరు

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** గోనెగండ్ల సెక్షన్కు ఎల్లెల్సీ నీరు శుక్రవారం మధ్యాహ్నం చేరాయి. ఎమ్మిగనూరు నుంచి గోనెగండ్లకు 130 క్యూసెక్కుల నీరు చేరినట్లు ఎల్లెల్సీ ఏఈ ఉదయ్ బాస్కర్,వర్క్ఇన్స్పెక్టర్అర్జున్ తెలిపారు. గోనెగండ్లకు చేరిన నీటిని గోనెగండ్ల, ఆలువాల ఎస్ఎస్ ట్యాంక్లకు. నీటి కుంటలకు విడుదల చేశారు. అలాగే తాగునీటి అవసరాలకు ముందు ప్రియార్టీ ఇస్తునట్లు తెలిపారు. మిగిలిన నీటిని మొత్తం కోడుమూరు కు మళ్లించారు. కోడుమూడు లో గత కొన్ని వారాలు గా తాగునీటి సమస్య తీవ్రమైంది. దాంతో విడ ందలైన నీటిని కోడుమూడు తాగునీటి అవసరాలకు మళ్లించినట్లు వారు తెలిపారు.

## జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ హెల్త్ వెల్నెస్ సెంటర్ తనిఖీ



**పాములపాడు,మేజర్‌న్యూస్ :** పాములపాడు మండలం మద్దూరు గ్రామం నందు గల హెల్త్ వెల్నెస్ సెంటర్ లో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ రికార్డ్స్ తనిఖీలు చేశారు. కమిటీ సభ్యులు జిల్లా మానిటరింగ్ కమిటీ ఆఫీసర్ డాక్టర్ సునీత, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ నజనీన్ ,జిల్లా డేటా మేనేజర్ శివ హెల్త్ వెల్నెస్ సెంటర్ నందు తనిఖీలో పాల్గొన్నారు. జిల్లా మానిటరింగ్ కమిటీ ఆఫీసర్ డాక్టర్ సునీత మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలలు మరియు శిశువులకు అందించే సేవలు ఆన్లైన్ లో నమోదు చేసిన వివరాలను సమీక్షించి తగిన సూచనలు అందించారు.బడిపిల్లలకు మరియు బడికి వెళ్ళని కిషోర బాలికలకు రక్తహీనత శాతన్ని క్రితం చేసిన పరీక్షలతో పోల్చి అవసరమైన పిల్లలకు ఇవ్వవలసిన చికిత్స మరియు సూచనలు అందించారు.శిశువులకు సరైన వయస్సు లో క్రమం తప్పకుండ టీకాలు వెయ్యాలన్నారు. క్షయ నివారణకు కొరకు వేస్తున్న బీ సి జి టీకా శాతన్ని పెంచాలని, కుష్ఠ ఇంటింటి సర్వే నిర్వహించి అనుమానితులను గుర్తించాలని తెలిపారు, స్టాప్ డయేరియా కార్యక్రమం సజావుగా నిర్వహించాలని, సీజనల్ వ్యాధులకు గురికాకుండా అవగాహనా కలిపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ అన్నమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున, సూపర్వైజర్ మద్దయ్య, రవికుమార్,ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకడుబూరులో సరాసరి వర్షపాతం

47.3 మి.మి నమోదు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో 2024-2025 ఈసంవత్సరం పెద్దకడుబూరు మండలంలో ఖరీఫ్‌సీజన్‌లోజూన్,జూలై నెలలో కురిసిన వర్షాలు సరాసరి 96.05 ఉండగా కేవలం 47.3మిమి వర్షం కురిసిందని అయితే 50శాతం లోటు ఉందని మండల ఏఎస్ఓ వెంకటేశ్వర్లు శుక్రవారం విలేకరులకు తెలిపారు. అలాగే మండలంలో ఖరీఫ్ సీజన్‌లో సాగు12. 911వేలు హెక్టారులో విస్తీర్ణంలో సాగు జరగాల్సి ఉండగా కాని ఇప్పటి వరకు 6వేల300 హెక్టార్లలో రైతులు సాగు చేశారని 50 శాతం లోటులో ఉందని ఆశించి నంత సాగు కాలేదని ఆయన తెలిపారు.

## ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీ మృతి..



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం గౌసియా(35) అనే గర్భిణీ స్త్రీ మృతి చెందారు. శుక్రవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గౌసియా ఆసుపత్రిలోని మెటర్నటీ వార్డులో జాయిన్అయింది.కాగా ఆమెకు రక్తం తక్కువగా ఉండడం,సాధారణ బరువు కన్నా తక్కువగా ఉండడం డెలివరీ సమయంలో ఉమ్మ్మ నీరు పోయి ఫిట్స్ రావడంతో హార్ట్ స్ట్రోక్ వల్ల మరణించారు. దీనితో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

## సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందని చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ తులసమ్మ తెలిపారు.శుక్రవారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణంలో సర్పంచ్ అధ్య క్షతన ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేశారు.ఈ గ్రామ సభలో ఎంపీడీఓ సూర్యనారాయణ రెడ్డి, ఇన్‌చార్జ్ ఈఓ తాహీర్‌హుసేన్‌లు మాట్లాడుతూ చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయితీ ఓడిఎఫ్ ప్లస్ గ్రామంగా ఎంపికైతే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేస్తుందన్నారు.కావున దీని కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పారిశుధ్యము,పరిశుభ్రత గురించి సచివాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవం

కార్గిల్ యుద్ధ వీరులకు సత్కారం


మాజీ సైనికులు నియాజీ, లక్ష్మయ్య లను సన్మానించిన నంద్యాల లయన్స్ క్లబ్

**నంద్యాలటౌన్,మేజర్‌న్యూస్:** శుక్రవారం కార్గిల్ విజయ్‌దివస్ రజతోత్సవ సందర్భంగా నంద్యాలలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధ వీరులను సత్కరించి, అమరులైన వీర సైనికులకు నివాళులర్పించారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన, కార్యదర్శి శిరిగిరి రమేష్ నిర్వహణలో, సీనియర్ లయన్స్ సభ్యులు జి. రవి ప్రకాష్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సైనికులు ఎస్ నియాజీ, టి. లక్ష్మయ్య లను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.ఎమ్.ఎ. మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 1999లో కార్గిల్ ప్రాంతాన్ని ఆక్రమించిన పాకిస్తాన్ సైనికుల్ని తరిమికొట్టి భారత ఆధీనంలోకి తెచ్చుకున్న ఈ రోజును కార్గిల్ విజయ దినోత్సవంగా నిర్వహించి, అమరులైన వీర సైనికులకు నివాళులర్పించి వారి త్యాగాలను మననం చేసుకుంటామని అన్నారు. వారి స్ఫూర్తిగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్ మాట్లాడుతూ సరిహద్దులలో అహర్నిశలు దేశాన్ని కాపాడుతున్న వీర జవాన్ల త్యాగాలు గుర్తుంచుకుని ,దేశ సమగ్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధ వీరులు నియాజి, లక్ష్మయ్యలు మాట్లాడుతూ తాము కార్గిల్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొన్నామని అయితే ఎందరో వీరుల ప్రాణ త్యాగం వల్లే కార్గిల్‌ని మన ఆధీనంలోకి తెచ్చుకోగలిగామని అన్నారు. నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతి ఏటా కార్గిల్ విజయ దివస్ రోజున మాజీ సైనికులను ఆహ్వానించి సత్కరించడం ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్ కోశాధికారి మామిళ్ల నాగరాజు, కార్యక్రమం స్పాన్సరర్ రవి ప్రకాష్ జోనల్ చైర్మన్‌పీవీ సుధాకర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, సీనియర్ లయన్స్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, డాక్టర్ సహదేవుడు,రమణయ్య, చంద్రమోహన్ ,దస్తగిరి, ఇమ్మడి రామకృష్ణుడు, కూర ప్రసాద్, పోసిన సుబ్బారావు,తోట శ్రీనివాస్, దొర్నిపాడు శేఖర్ పాల్గొన్నారు.

# కార్గిల్ అమరవీరులకు నివాళులు




**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం పురస్కరించుకొని శుక్రవారం భారత సైనికుల ధైర్యం త్యాగం స్మరించుకుంటూ 26వ కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు ఆళ్లగడ్డ అపుస్మ యూనిట్ ఆధ్వర్యంలో జరిగాయి.అపుస్మ ఆళ్లగడ్డ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఎస్ ఆర్ కె ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కే శేఖర్ మరియు ప్రిన్సిపాల్ బి నాగరాజు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం తో కలిసి పాఠశాల నుండి ర్యాలీగా 25వ కార్గిల్ విజయ్ దివస్ బ్యానర్ మరియు కార్గిల్ యుద్ధ వీరుల చిత్రపటాలతో జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై, జై జవాన్, జై జై జవాన్, జై భారత్, వందనం వందనం అమర వీర జవానులకు వందనం అంటూ నినాదాలతో మరియు కార్గిల్ యుద్ధ వీరులైన కెప్టెన్ విక్రమ్ పాత్ర, యోగేంద్ర సింగ్, సంజయ్ కుమార్, మేజర్ పద్మపాణి ఆచార్య అమర్ రహే అంటూ బస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూలీలు వద్దకు వెళ్లి కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర జవానులకు సెల్యూట్ చేసి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల విధి నిర్వహణపై జిల్లా అధికారుల విచారణ

ప్రభుత్వ ఆసుపత్రిలో రగడ
( మేజర్ న్యూస్ కు స్పందన )


ప్రభుత్వ వైద్యశాలలో రగడ

సూర్య పత్రికలో ప్రచురితమైన వార్తకథనం


విచారణ చేస్తున్న జిల్లా అధికారులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వైద్యులు షేక్. ఇమ్రాన్, అంజలీలు విధి నిర్వహణ పట్ల గత కొన్ని నెలలుగా ఆరోపణలు నెలకొని కొన్ని ఈ నెలలో లిప్రభుత్వ ఆసుపత్రిలో రగడ లిడిడిఓ కోసమే కుమ్ములాట, లినిస్సహాయ స్థితిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అనేశీర్షికతో సూర్య దినపత్రికలో వార్త ప్రచురితమయ్యాయి.ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా ఆడిషనల్ డిఎంహెఓ శారదాబాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఇద్దరు వైద్యుల విధులపై శుక్రవారం ఆడిషనల్ డిఎంహెచ్ ఓ శారదాబాయి స్థానిక పిహెచ్సిలో 13సచివాలయాలవైద్య ఆరోగ్య సిబ్బందితో విడివిడిగా విచారణ చేపట్టారు. వారిచ్చిన సమాచారాన్ని లిఖిత పూర్వకంగా తీసుకున్నారు.ఈ విచారణ నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేస్తామని ఆమే తెలిపారు. ఇదీలా ఉంటే అత్యధిక జనాభా కలిగిన మేజర్ గ్రామ పంచాయితీలో ఉన్న ఈ పిహెచ్సికి ప్రతి రోజు సుమారు 100కు పైబడి పేషెంట్లు వివిధ అనారోగ్య కారణాలతో పిహెచ్సికి వస్తుంటారు. అయితే ఇద్దరు వైద్యులు ఉన్నా విరిద్దరి మధ్య డిడిఓ పోస్టు కొరకు మనస్పర్ధలు చోటు చేసుకున్నాయి. దీంతో పిహెచ్సికి వైద్యం కోసం వచ్చిన వారికి చికిత్స సరిగ్గా అందక పోవడంతోప్రజలుఇబ్బందులకు గురౌతున్నారు. గత నెల 24వ తేదిన డిడిఓగా వైద్యురాలు అంజలిని నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు అంజేశారు. అయితే ప్రస్తుతం డిడిఓగా భాధ్యతలు నిర్వహిస్తున్న వైద్యులు షేక్.ఇమ్రాన్ ససేమీర బాధ్యతలను అప్పగించనని చెప్పి, సిబ్బందిని తను చెప్పినట్లే విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. డిడిఓ భాధ్యతలను నిలబెట్టుకొనేందుకు షేక్. ఇమ్రాన్ ససేమీర భాధ్యతలను అప్పగించనని చెప్పి, సిబ్బందిని తను చెప్పినట్లే విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. డిడిఓ భాధ్యతలను నిలబెట్టుకొనేందుకు షేక్.ఇమ్రాన్ నెల రోజుల పాటు భాధ్యతలను అప్పగించలేదని ఆరోపణలు ఉన్నాయి.ఎట్టకేలకు వైద్యురాలు అంజలికి డిడిఓగా 4రోజుల క్రితం విధులు అప్పగించినట్లు షేక్ ఇమ్రాన్ విలేఖరులకు తెలిపారు. విధులు తీసుకున్న రెండు రోజులకే వైద్యురాలు ఆంజలి విధి నిర్వహణపై ఆరోపణలు రావటంతో పిహెచ్సిలో ఎం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఎదురైంది. దీంతో జిల్లా అధికారులు ఈ విషయమై విచారణ చేపట్టారు. డి డి ఓ కోసం ఇద్దరు వైద్యులు పైరవీలు చేయడం కోసమెరుపు..

## బిఎల్ఓలతో సమావేశం అయినా ఇన్‌ఛార్జ్ తహశీల్దార్

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తహశీల్దార్ కార్యాలయం నందునందు బూత్ లెవెల్ అధికారులతో సమావేశం ఇన్చార్జి తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం నందు కొత్త ఓటు కొరకు నమోదు చేసుకున్న ప్రతి అప్లికేషన్‌ని పరిశీలించి ఓటు నమోదు చేయమని, అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటు నమోదు కొరకు కృషి చేయమనీ,ఓటర్ లిస్ట్‌లో చనిపోయిన మరియు శాశ్వతంగా ఊరు విడిచి విల్లిన ఓటర్‌లను ఫారం7 ద్వారా ఓటు తొలగించుటకు అప్లై చేయవలసిందిగామరియుఏమైనాతప్పులుఉన్నయెడల ఫారం-8 ద్వారా కరెక్షన్ చేయాలని బిఎల్ఓలను తాసిల్దార్ ఆదే శించారు. ఆ సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఎన్నికలు సీనియర్ సహాయకులు విజయలక్ష్మి ,బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

సూర్య



### బిందు తుంపర్ల సేద్యంపై

# రైతులకు అవగాహన కల్పించి లక్ష్యాన్ని సాధించండి

- పండ్ల తోటల పెంపకంపై రైతులను ప్రోత్సహించండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉద్యాన పంటలు, బిందు తుంపర్ల సేద్య వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం బేతంచెర్ల మండలం లోని బలపాలపల్లి, బుగ్గాని పల్లి,కె.కె.కొట్టాల సమీపంలోని బిలసర్గం గుహలను కలెక్టర్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన పంటల అభివృద్ధిలో భాగంగా పండ్ల తోటల పెంపకాన్ని, ప్రభుత్వం నిర్దేశించిన 5 వేల హెక్టార్లలో బిందు తుంపర్ల సేద్య లక్ష్యాన్ని సాధించే క్రమంలో రైతులను ప్రోత్సహించాలని ఏపీఎంఐపి పిడిని ఆదేశించారు. మొదటగా బలపాలిపల్లి గ్రామంలో గత సంవత్సరం మామిడి తోటకు డ్రిప్ సౌకర్యం కల్పించిన రైతు పొలాన్ని కలెక్టర్ సందర్శించి ఎంత సబ్సిడీ వచ్చిందని, ఏ పంట వేశారు, ఎన్ని ఎకరాల పొలం ఉందని మహిళా రైతు కృష్ణవేణమ్మను అడిగి తెలుసుకున్నారు. 4.6 ఎకరాలలో మామిడి పంట వేశానని,రూ. 2.3 లక్షల డ్రిప్ పరికరానికి సబ్సిడిపోయి రూ. 27 వేలు చెల్లించానని, బిందుసేద్య వినియోగం వల్ల పంట సాగుకు బాగా వచ్చిందని రైతు కృష్ణవేణమ్మ కలెక్టర్‌కు తెలిపారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పోలూరు శ్రీనివాసరెడ్డి, జీవన్ చౌదరి,జువ్వాజి వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్యలు వీధిలైట్లు, త్రాగునీటి సమస్య, స్మశానవాటిక సమస్యలను తీర్చాలని వినతిపత్రాన్ని అందచేశారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టిన మామిడి ప్లాంటేషన్ ను కలెక్టర్ ప్రారంభించారు. మామిడి మొక్కలు ఎక్కడినుండి దిగుమతి చేసుకుంటున్నారు, ఉపాధి కూలీలు ఎన్ని గంటలు పని చేస్తున్నారు, రోజుకు ఎంత కూలి ఇస్తున్నారు, ప్రతిరోజు రూ. 300 లకు తక్కువ కాకుండా కూలి గిట్టుబాటు వుండే విదంగా పనులు కల్పించాలని ఎంపీడీఓ, ఏపీఓను ఆదేశించారు. అనంతరం బిలసర్గం లోని పురాతన గుహలను సందర్శించి అక్కడి ఆహ్లాదకర వాతావరణంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. 26 ఎకరాలలో ఉన్న గుహలకు నెలకు ఎంతమంది పర్యాటకుల గురించి , ఆదాయ వివరాలను పర్యాటకశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. బిలసర్గం గుహలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక ఇవ్వాలని, అలాగే నిర్మించిన రెస్టారెంట్ ను తక్షణమే ప్రారంభించి నాణ్యమైన తినుబండారాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పర్యటించే విఐపి లను ఇక్కడికి తీసుకోవచ్చి తిలకించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అనంతరం బుగ్గానిపల్లి తండాలో డ్రాగన్ ఫ్రూట్ వేసిన రైతు పొలాన్ని కలెక్టర్ పరిశీలించి ఎన్ని రోజులలో పంట వస్తుంది, మార్కెటింగ్ సదుపాయం ఎలా చేస్తున్నారని సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుగ్గానిపల్లి తండాలో ఉన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. ఏపీఎంఐపి పిడి సత్యనారాయణ, డ్వామా పిడీ రామచంద్రారెడ్డి, ఏపీడి బాలాజీ నాయక్,ఎంపిడిఓ రవి ప్రసాద్,వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్,ఏపీఓ శేషన్న తదితరులు పాల్గొన్నారు.



### శాకాంబరీదేవి అలంకరణలో

# శ్రీవాసవి అమ్మవారు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ఆషాడమాసాన్ని పురస్కరించుకొని ప్యాపిలిలోని స్థానిక అమ్మవారిశాల నందు వెలసిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శుక్రవారం శాకాంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు రాజమురళీకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు 30 రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి, భక్తితో తయారు చేసిన వందకు పైగా స్వీట్లు తయారు చేసుకొని అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో అమ్మవారిశాలకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని, అమ్మ అనుగ్రహం పొందారు.


శాకాంబరీదేవిగా అమ్మవారు, అమ్మవారికి స్వీట్లు సమర్పించేందుకు తరలివస్తున్న ఆర్యవైశ్య మహిళలు



కర్నూలు రైల్వేస్టేషన్ తనిఖీ చేస్తున్న దృశ్యం

# కర్నూలు సిటీ సెక్షన్‌ను తనిఖీ చేసిన రైల్వే జీఎం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** గుంతకల్లు–డోన్, కర్నూలు సిటీ సెక్షన్‌ను శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే జీఎ అరుణ్‌కుమార్‌జైన్ తనిఖీ చేశారు. డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో డివిజన్ పనితీరుపై సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వివిధ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించి ప్రస్తుతం కొనసాగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నూతనంగా నిర్మించిన డివిజనల్ ఆపరేషన్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కేంద్రంలో రైలు కార్యకలాపాలు సజావుగా నిర్వహించడానికి 24/7 పర్యవేక్షిస్తారు. జనరల్ మేనేజర్ గుంతకల్లు నుంచి డోన్ సెక్షన్ వరక రియర్ విండో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ట్రాక్‌లు, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణకు సంబంధించి భద్రతా అంశాలను పరిశీలించారు. ఆయన వెంట హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్‌విష్ణోయ్ ఉన్నారు.


ఎస్పీని సన్మానిస్తున్న దృశ్యం

### ఉద్యోగులకు అన్ని విధాల

# అండగా ఉంటా : ఎస్పీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జి.బిందుమాధవ్‌ను శుక్రవారం ఉద్యోగ సంఘాల నేతలు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ చైర్మన్ వీసీహెచ్.వెంగల్‌రెడ్డి, కర్నూలు నగర అధ్యక్షుడు ఎంసీ కాశన్న, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాసులు, కోడుమూరు తాలూకా కార్యదర్శి వలి పాల్గొన్నారు.

### రాయలసీమకు నిధులు తీసుకోవడంలో

# సఫలీకృతం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** అర్థాకలి, ఆత్మహత్యలు, అప్పులకు నిలయంగా మారిన రాయలసీమ వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు సీఎం చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్‌లు ఒక ప్రణాళికను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక నిధులు తీసుకరావడంలో సఫలీకృతులు అయ్యారని తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో సీఎం చంద్రబాబునాయుడు కృషి వల్లే రాష్ట్రానికి అనేక వేలకోట్ల నిధులు వచ్చాయన్నారు. అమరావతి నిర్మాణానికి రూ.15వేలకోట్లు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు తీసుకవచ్చారన్నారు. రాయలసీమ కోసం సీఎం చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, నంద్యాల నాగేంద్ర, పోతురాజు రవికుమార్, ఆకెపోగు వెంకటస్వామి, చంద్రశేఖర్, సత్రం రామక్రిష్ణుడు, పేరపోగు రాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి

# ఘనంగా గ్రామ దేవతల కుంభోత్సవం


విశేష ఆలంకరణలో దేవమ్మ దేవి


కుంభోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుందలో గ్రామ దేవతలైన శ్రీ దేవమ్మ దేవి,మారెమ్మ దేవిల కుంభోత్సవం కార్యాక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు.ఆషాడమాసంలో భాగంగా శుక్రవారం గ్రామ దేవతల వేడుకలను భక్తిభావంతో జరుపుకున్నారు.స్థానిక బస్టాండ్ ముందు ఉన్న పెద్దబావిలో గంగి పూజాను చేసి బీరప్ప డోళ్ళు మేళాతాళాలతో భజనాల ద్వారా గ్రామ పురవీధుల గుండా కుంభోత్సవాన్ని నిర్వహించి దేవాలయాల్లో కుంభాలను ప్రతిష్టాపించారు.అనంతరం ఇంటిల్లి పాదిగా భక్తులు దేవతలకు తీపిపదర్ధాలను నైవేధ్యం సమర్పించి గ్రామాన్ని ఎల్లా వేళలా కాపాడుతూ..ప్రజలు ఆయురారోగ్యంగా ఉండేలా దీవించి..సకాలంగా వర్షాలు కురిపించి పాడి పంటలు చక్కగా పండి మంచి దిగుబడులను అందేలా చూడాలని భక్తులు దేవతలను వేడుకున్నారు.భక్తులతో దేవాలయాలు కిక్కరించాయి.

# సబ్సిడీపై జిలుగు విత్తనాలను రైతులకు పంపిణీ చేయాలి


బిల్లలాపురం గ్రామంలోని పొలంలో పైరు పంటను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలం బిల్లలాపురం గ్రామ శివారులోని పచ్చిరొట్టె పైరుపంటను జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సబ్సిడీపై జిలుగు విత్తనాలను రైతులకు పంపిణీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎకరాకు 12కిలోల జిలుగు విత్తనాలు అవసరమవు తాయని 30 రోజుల్లోగా పంట ఏపుగా పెరిగి పూర్తి దశకు చేరుకుంటుందని జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం సీడ్ విలేజ్ వరి విత్తన నర్సరీని ఆయన పరిశీలించారు. రైతు సేవా కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి సబ్సిడీపై విత్తనాలు ఎలా ఇస్తున్నారు. ఒక్కొక్క రైతుకు ఎంతమేర ఇసుతన్నారని గ్రామ వ్యవసాయ సహాయకులను జేసీ ప్రశ్నించారు. రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించిన పొలంబడి సీడ్ విలేజి పోగ్రాం కింద చేపట్టిన అంశాలను పరిశీలించారు. బిల్లలాపురంలో 114మంది సీసీఆర్సీ కార్డులకు అర్హత పొందారని డీఈఓ జాయింట్ కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కౌలు రైతులకు కార్డులను పంపిణీ చేశారు.

### కర్నూలు రేంజ్ డీఐజీని కలిసిన

# గౌరు వెంకటరెడ్డి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్‌ను శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. డీఐజీ కోయ ప్రవీణ్‌కు పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు.


పూలమొక్క అందజేస్తున్న గౌరు వెంకటరెడ్డి